క్లుప్తంగా

బస్వాపురం ప్రాజెక్ట్ ముంపు బాధితులను ఆదుకోవాలి

భువనగిరి రూరల్ : బస్వాపురం ప్రాజెక్ట్ ముంపు బాధితులను ఆదుకోవాలని భూ నిర్వాసితుల జేఏసీ నాయకుడు వల్దాస్ రాజ్ కాలభైరవ డిమాండ్ చేశారు. బుధవారం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంపు గ్రామాల ఇళ్లకు నష్టపరిహారం, పట్టా, కబ్జా భూముల నష్టపరిహారం విషయంలో చొరవ తీసుకావాలన్నారు. ఈ సమావేశంలో పలువురు భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

బీబీనగర్: మండలంలోని మాదారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా పంజాల సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా భాస్కర్, నరేందర్, ప్రధాన కార్యదర్శిగా పగడాల కాంతారెడ్డి, కోశాధికారిగా పంజాల శ్రీరాములు, సహాయ కార్యదర్శిగా కమలాకర్, ఆర్గనైజర్‌గా కిష్టయ్యలను ఎన్నుకున్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులుగా సాయికిరణ్, సంతోష్, దుర్గప్రసాద్, రాజులను ఎన్నుకున్నారు.

'విశ్వకర్మ యోజన'ను సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం : విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలని బీజేపి జిల్లా నాయకుడు ముత్యాల హన్మంతరెడ్డి అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో బుధవారం విశ్వకర్మ యోజన పథకం ఉచిత నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు చీర గణేష్, ముత్యాల సురేందర్ రెడ్డి, పాముల పర్తి నరేష్ చారి, సిద్దరాజ్ చారి, హరి వర్ధన్ రెడ్డి, నరేష్ చారి, బాబు, కుమార్ పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన ఉచిత నమోదు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ఉచిత నమోదు కార్యక్రమాన్ని బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, మండల అధ్యక్షుడు దీటి సందీప్, ఉపాధ్యక్షులు గూడె మధుసూదన్, నాయకులు ఆరె శ్రీను, ఎన్.శ్రీను, టంగుటూరి వెంకన్న, బరిగెల శేఖర్, కొంపెల్లి గణేష్, శ్యామల, నరేష్, మత్స్యగిరి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వావిళ్లపల్లి గ్రామానికి చెందిన ఆడపు శంకరయ్య లక్ష్మమ్మ ఇళ్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. బుధవారం గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవితసాగర్ బాధితులను పరామర్శించారు. నూతన ఇంటిని నిర్మించి ఇస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. అదే విధంగా మాతృదేవో ఆనాథాశ్రమం నిర్వహకుడు గట్టు గిరి రూ.20వేలు, క్వింటా బియ్యం అందజేశారు. టీడీపీ నాయకులు నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో దబ్బిక స్వామి, గడ్డం మురళీధర్‌రెడ్డి, దోటి జంగయ్య, పాపయ్య, సత్తయ్య, రాజు, రాజశేఖర్, స్వామి తదితరలున్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉగ్గె భిక్షపతి కుటుంబానికి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి 1993–94 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.40వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పానగాని జహంగీర్ గౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు, ఎద్దు శ్రీను, ఎస్.పురుషోత్తంరెడ్డి, శ్రీనువాస్, బి. శ్రీనువాసరెడ్డి, సుమలత, శ్రీశైలం, ఎల్లస్వామి, వెంకటరెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన దోసపాటి మల్లయ్య (56) బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. మల్లయ్య మృతదేహాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రకటించిన రూ.5వేల ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు . ఈ కార్యక్రమంలో గూడూరు గోపాల్‌రెడ్డి, మల్లేశ్, లింగాల నర్సింహ, మర్రి పాండురెడ్డి, రవి, రాజు, రెహాణ్య, గోపి, ఇబ్రహీం ఉన్నారు. అలాగే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వాకిటి జంగారెడ్డి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడి శ్రీనువాస్ బుధవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కష్టపడుతున్న తగిన గుర్తింపు ఇవ్వడం లేదనే రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

స్కూల్ బ్యాగులు, షూ పంపిణీ

చౌటుప్పల్ : మండలంలోని పంతంగి గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ సమకూర్చిన స్కూల్ బ్యాగులు, షూలను బుధవారం సర్పంచ్ బాతరాజు సత్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు రఘుప్రసాద్, బాలరాజు, వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములకు హద్దుల గుర్తింపు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు వెంట సర్వేనంబర్ 113, 114లలో గల ప్రభుత్వ భూములకు బుధవారం రెవెన్యూ అధికారులు హద్దులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగన్నాథరావు, డివిజన్ సర్వేయర్ వెంకటయ్య, మండల సర్వేయర్ మురళీధరన్ ఉన్నారు.

పేదల సంక్షేమం కోసమే 'ప్రజా పాలన'

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



భువనగిరి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



యాదగిరిగుట్ట రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

భువనగిరి : పేదల అభివృద్ధి, సంక్షేమం కోసమే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా పాలన కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ అమరేందర్, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు నరేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి టౌన్ : ప్రజా పాలన సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎనబోయిన ఆంజనేయులు అన్నారు. బుధవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తుల స్వీకరణపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : ప్రజాపాలన కార్యక్రమంపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ప్రజా ప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీడీఓ గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపీఓ అనురాధ దేవి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీటీసీలు కంచి లలిత మల్లయ్య, పాశం శివానంద, రాంపల్లి కృష్ణ, రాసాల మల్లేష్, సర్పంచ్‌లు కడమంచి ప్రభాకర్, జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, ఎలిమినేటి కష్టారెడ్డి, చిన్నం పాండు, అంకర్ల మురళి, మాజీ నాయక్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ప్రజా పాలనను పకడ్బందీగా నిర్వహించాలి

యాదగిరిగుట్ట రూరల్ : ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీలకు సంబంధించిన ధరఖాస్తులను ప్రజల వద్ద నుంచి గ్రామ పంచాయతీల వద్ద గ్రామ సభల ద్వారా స్వీకరించనున్నట్లు తెలిపారు. గ్రామ సభలపై గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా చర్య తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డును జతచేసేలా చూడాలన్నారు. సభల నిర్వాహణకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మండల ప్రత్యేక అధికారి సబిత, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ప్రజాపాలన గ్రామసభలు దరఖాస్తుల స్వీకరణపై మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ శాంతిలాల్, ఏఓ సుబ్బూరి సుజాత, ఏఎస్సై దేవేందర్ పాల్గొన్నార.



మోటకొండూర్ : అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ వీరస్వామి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల ప్రత్యేక అధికారి భూక్యా దేవ్‌సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని వినోబాభావే మందిరంలో ప్రజాపాలనపై వార్డు ఆఫీసర్లు, కౌంటర్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, టీమ్ లీడర్ కె. నర్సింహారెడ్డి, ఏఓ ఏజాజ్ అలీఖాన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, దేవరాయ కుమార్, కోఆప్షన్‌సభ్యురాలు నుస్రత్‌సుల్తానా, మేనేజర్ శ్రీనివాసస్వామి, ఏఈ శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్ పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

గుండాల : ప్రజా పాలన కార్యాక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఎంఏఓ లావణ్య, ఏఈఓలు దామోదర్, పరమేశ్వర్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాజారామ్

ఆత్మకూరు(ఎం): ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి రాజారామ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలనపై అధికారులకు జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. 28న మోదుగుకుంట, మొరిపిరాల, మోధుభావిగూడెం, సారగండ్ల గూడెం, 29న పల్లెర్ల, పల్లెపహాడ్, 30న లింగరాజుపల్లి, తిమ్మాపురం, పోతిరెడ్డిపల్లి, ఉప్పలపహాడ్, జనవరి 2న ఆత్మకూరు(ఎం), 3న కూరెల్ల, రహీంఖాన్‌పేట, ఆత్మకూరు(ఎం), 4న కొరటికల్, పారుపల్లి, ఆత్మకూరు(ఎం), 5న టి. రేపాక, సింగారం, రాయిపల్లి, సర్వేపల్లి, 6న కప్రాయపల్లి, రాఘవాపురం, పుల్లాయిగూడెం, తుక్కాపురంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ నిరంజన్, ఎంపీఓ పద్మావతి, డిప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ప్రజా పాలనను విజయవంతం చేయాలని ఎంపీపీ గుత్త ఉమాదేవి ప్రేమ్ చందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమంపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రత్యేకధికారులు మన్యానాయక్, జైపాల్ రెడ్డి, ఎంపీడీఓ రాములు ఉన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ప్రజా పాలన కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఎంపీఓ కేదారీశ్వర్, ఆర్ఐ మనోహర్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ భూక్యా దేవ్‌సింగ్

అవగాహన సమావేశం

తుర్కపల్లి: ప్రజాపాలన కార్యక్రమంపై ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జింకల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీవైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీడీఓ నూనె ఉమాదేవి, తహసీల్దార్ దేశ్యనాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, మోహన్ బాబునాయక్, సర్పంచ్‌లు పడాల వనితశ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ, రామోహన్‌శర్మ, మహేందర్, మల్లప్ప, సురేశ్, శ్రీనివాస్‌రెడ్డి, షరీఫ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని మండల నోడల్ అధికారి, జిల్లా గ్రౌండ్ వాటర్ డీటి జ్యోతి కుమార్ అన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలోని ఓం శివ ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలనపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎంపీడీఓ సరిత, ఎంపీఓ మాలిని, ఎంఏఓ పద్మ పాల్గొన్నారు.



తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్



సంస్థాన్ నారాయణపురం: మాట్లాడుతున్న ఎంపీపీ గుత్త ఉమాదేవి

నేటినుంచి గ్రామ సభలు

చౌటుప్పల్ : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మండలంలో గురువారం నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎస్.హరికృష్ణ, ఎంపీడీఓ బీ.సందీప్‌కుమార్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న దామెర, చింతలగూడెం, గుండ్లబావి, కాట్రేవు, 29న మసీదుగూడెం, పెద్దకొండూర్ , ధర్మోజిగూడెం, ఆరెగూడెం , 30న జైకేసారం, పంతంగి, జనవరి 2న అల్లాపురం, డి.నాగారం, ఎల్లంబావి, అంకిరెడ్డిగూడెం, 3న కొయ్యలగూడెం, దండుమల్కాపురం, 4న తూప్రాన్‌పేట, కైతాపురం , మందోళ్లగూడెం, కుంట్లగూడెం , 5న ఎల్లగిరి, నేలపట, ఎస్.లింగోటం , 6న చిన్నకొండూర్ , పీపల్‌పహాడ్, ఎనగండితండా లో సభలు నిర్వహించనున్నారు.

మున్సిపాలిటీ వార్డులలో..

ప్రజాపాలన వార్డు సభల నిర్వహణకు మున్సిపాలిటీ పరిధిలో రెండు టీంలను ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శేఖర్‌లు ఆయా టీంలకు నేతృత్వం వహించనున్నారు. 28న 1వ వార్డులో లింగారెడ్డిగూడెంలో, 2వ వార్డు తాళ్లసింగారంలో, 3వ వార్డులో, 29న 4, 5, 6, 15వ వార్డులలో, 30న లక్కారం 7వ వార్డు, 8వ వార్డులలో, 2న చౌటుప్పల్‌లోని 9, 10, 11వ వార్డులలో 3న 12, 13వ వార్డులో, 4న 14, 16వ వారుల్డలో, 5న 17, 18వ వార్డులలో, 6న 19, 20వ వారుల్డలో సభలను నిర్వహించనున్నారు.

రామన్నపేట : రామన్నపేట మండలంలో గురువారం నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న సూరారం, బాచుప్పల, నిధానపల్లి, బోగారంలలో, 29న సిరిపురం, వెల్లంకిలో, 30న ఇంద్రపాలనగరం, రామన్నపేటలలో, జనవరి 2న లక్ష్మాపురం, కొత్తగూడెం, దుబ్బాక, మునిపంపులలో 3న కక్కిరేణి, ఎన్నారం, శోభనాద్రిపురం, నీర్నెములలో 4న కొమ్మాయిగూడెం , సర్నేనిగూడెం, జనంపల్లి, ఉత్తటూరులో 5న బి. తుర్కపల్లి, కంకుడుపాములలో 6న పల్లివాడ. ఇస్కిళ్ల గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మోత్కూరు : నేటి నుంచి ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న పనకబండ, రాగిబావి, 29న ముశిపట్ల, అనాజిపురం, 30న పాటిమట్ల, జనవరి 2న సదర్శాపురం, 3న పాలడుగు, 4న దత్తప్పగూడెం, 5న దాచారం, 6న పొడిచేడులలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో గురువారం నుంచి వార్డు సభలు నిర్వహించనున్నట్లు కమిషనర్ సి.శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అడ్డగూడూరు : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో గురువారం నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న కొండాపేట, గోవిందాపురం, మానాయికుంట, వేల్దేవి, 29న చిన్నపడిశాల, బొడ్డుగూడెం, జానకీపురం, 30న ధర్మారం, లక్ష్మీదేవికాల్వ, చిర్రగూడూరు, చౌల్లరామరం, 2న కోటమర్తి, 4 తేదీ వరకు అడ్డగూడూరు మండల కేంద్రంలో నిర్వహించనునట్లు తెలిపారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

మోత్కూరు : రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో నిర్మించిన రిటైర్డ్ ఉద్యోగుల అదనపు భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. మోత్కూరులోని పెద్ద చెరువు వద్ద తెలంగాణ అమర వీరుల భవనం నిర్మింపజేస్తానన్నారు. మోత్కూరు యూనిట్ అధ్యక్షుడు బి.యాదిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంతకండ్ల దామోదరరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కె.మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖల ఆనందం, ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హెచ్.చందర్‌రావు, మన్నె అంజయ్య, జి.సోమిరెడ్డి, భాస్కరాచారి, కె.ప్రకాష్‌రాయుడు, డీసీసీ యాదాద్రి, సూర్యాపేట జిల్లాల అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, వల్లభాయ్, రామచంద్రు, అవిశెట్టి అవిలుమల్లు, భారతి, యాదలక్ష్మి, సునంద, నర్సింహ రెడ్డి, యాదగిరి, ప్రభాకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

ఎమ్మెల్యేకు సన్మానం


తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, ఓ.సత్యనాథ్, మంగేష్, ఎస్.ఎన్.చారి, హైమద్, అంజయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్ కేంద్రానికి చెందిన జాతీయ కనీస వేతనాల బోర్డు మాజీ డైరెక్టర్ కల్వల ప్రకాష్‌రాయుడును బుధవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. ఆయనవెంట మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, కూరెళ్ల ఉప్పలయ్య, జావేద్ పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

మోత్కూరు : దేశంలో బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు, యువతరం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో బుధవారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సదర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు మదూరి సోమిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. మొగుళ్ల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, బుషిపాక నర్సింహ, చేతరాశి సత్తయ్య, తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లేషం, శరత్, రాములు, సోమనర్సయ్య, లక్ష్మీనర్సయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యానాల దామోదర్‌రెడ్డి

విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం

రామన్నపేట : విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. బుధవారం జరిగిన రామన్నపేట మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28,29, 30 తేదీలలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంతో విద్యార్థుల డ్రాపౌట్స్ పెరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు మేకల జలేందర్, పుట్టల ఉదయ్, కంబాలపల్లి సాయికుమార్, మేకల శివ, కల్లూరి శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిని యాప్‌లో నమోదు చేయాలి

గుండాల : విద్యార్థుల ప్రగతిని స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలని ఎంఈఓ వి.శ్రీధర్ అన్నారు. బుధవారం మండలంలోని పాచిల్ల ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొలి మెట్టు రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరేషం, శ్రీలక్ష్మి, సీఆర్పీ లింగయ్య పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని పలు వార్డుల్లో మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎరుకల సుధా, కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి, ముక్కెర్ల మల్లేష్, బిట్టు సరోజా, మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులకు ధన్యవాదాలు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సహకరించిన సీపీఐ నాయకులకు ధన్యవాదాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని విధాలుగా కమ్యూనిస్టులకు సహకరిస్తానన్నారు. కేంద్రంలోని బీజేపీ గద్దె దింపడానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, హరిచంద్ర, కల్లెపల్లి మహేందర్, జల్లి రాములు, గాదెగాని మాణిక్యం, చిగుళ్ల లింగం, అన్నెమైన వెంకటేష్, సిలువేరు దుర్గయ్య, అనంతుల రాంచంద్రం, చౌడబోయిన కనకయ్య, పేరబోయిన మహేందర్, రాములు పాల్గొన్నారు.



ఆలేరు రూరల్ : రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులు ప్రారంభం

ఆలేరురూరల్ : పట్టణంలో రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలో అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై మంత్రులతో చర్చించి పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం, ఎంపిపి అశోక్, ఎజాజ్, విద్యాసాగర్, భూపతి, లోకేష్, పేరపు సిద్దులు, శ్రీకాంత్, ఉప్పలయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కనులపండువగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బెలిదె వెంకటేశం, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, కార్యదర్శి సత్యం, శ్యాంఘటాని, రాములు, వినోద్,నాగరాజు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల మహా పడిపూజా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షుడు మెరుగు గోపాల్‌యాదవ్, రాపోలు రాంచంద్రం, గురుస్వాములు రేపాక జగన్, తండ వెంకటేశం, దొంత సుదర్శన్, ఎన్నం శివకుమార్, రామకృష్ణ, శ్రీనివాస్, నాగేశ్, కీర్తి సంజీవ, కరుణాకర్‌రెడ్డి, నాగేశ్, మురళి, రాజశేఖర్, అరవింద్, వెంకటేశ్‌గౌడ్, రామేశ్వర్, భాను, వీరేశ్, వినోద్, సాయి, సందీప్, లింగస్వామి, మణిశంకర్, శివకుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు గ్రామంలో బుధవారం సర్పంచ్ కోళ్ల స్వామి ఆధ్వర్యంలో హరిహరపుత్ర అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులు స్వామి వారికి అభిషేకాలు, పుష్పార్చన నిర్వహించారు. పద్దెనిమిది మెట్లపై పడిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మంచిరాజు శరత్ చందర్, పొనుగోటి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి పడి పూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో గురుస్వామి దాసరి వీరన్న ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పుష్పార్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడు కట్టుకుని అయ్యప్పమాలధారులు శబరిమలైకి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాజు, ప్రవీణ్.బాలకృష్ణ, సైదులు పాల్గొన్నారు.



భువనగిరి : పూడిపూజల్లో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో పాశం ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శ్రీఅయ్యప్ప స్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, గురు స్వాములు గోపాల్, జానయ్య, రమేష్, పాండు, వెంకన్న, అంజయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పడిపూజ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల వినోద్‌స్వామి శుక్లం చార్యలు, పెండెం శ్రీనివాస్, తిప్పారం నాగేశ్, బ్రహ్మం, రాచర్ల నాగరాజు, భాస్కర్, పత్తిపాటి ఆనంద్, కుమార్, గణేశ్, సందీప్‌చారి, రాజు, మణికంఠ, ఉదయ్‌కుమార్, బాలక్రిష్ణ, ఆంజనేయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నీల యాదయ్యకు నివాళి

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన టీడీపీ మండల అధ్యక్షుడు నీల యాదయ్య మంగళవారం మృతి చెందాడు. బుధవారం యాదయ్య మృతదేహాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల కృష్ణగౌడ్ బైక్‌ను, నీల మునగయ్య జీవాల కొట్టాన్ని పరిశీలించారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్రనాయకులు రాపోలు నర్సింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి , ప్రభాకర్, వెంకటరాజిరెడ్డి, పున్న జగన్మోహన్, బత్తుల క్రిష్ణగౌడ్, ఎండీ రెహాన్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

భువనగిరి టౌన్ : ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని బుధవారం చేనేత సంఘం నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ భువనగిరి శ్రీనివాస్, జోగు శ్రీనివాస్, భారత్ భూషణ్, మంత్రి రాములు, వడ్డేపల్లి యాదగిరి, వుడుత రాములు, సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి టౌన్ : భువనగిరి పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ, పుట్టపాక భీష్మ శర్మ, కూర వెంకటేష్, నరసింహ చారి, కొల్లూరి రాజు, పిట్టల బాలరాజ్, జంగిటి వినోద్ పాల్గొన్నారు.